# Official Visit of Foreign Minister of New Zealand to India (February 7-10, 2023)

February 07, 2023

# భారత్-న్యూజిలాండ్ విదేశాంగ కార్యాలయాల మధ్య చర్చలు (ఫిబ్రవరి 7-10, 2023)

ఫిబ్రవరి 07, 2023

1. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్. జైశంకర్ ఆహ్వానం మేరకు న్యూజిలాండ్ విదేశాంగ మంత్రి శ్రీయుత Ms. మహూటా 2023 ఫిబ్రవరి 07-10 మధ్య భారత్‌లో అధికారికంగా పర్యటిస్తున్నారు. ఆమె వెంట అత్యున్నత స్థాయి అధికారులు మరియు వ్యాపార బృందాలు కూడా ఉన్నాయి. విదేశాంగ మంత్రిగా భారత్‌లో తొలిసారి పర్యటిస్తున్న సందర్భంగా విదేశాంగ మంత్రి మహూటా ఢిల్లీ మరియు ముంబైలను కూడా సందర్శిస్తారు.

2. భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ విదేశాంగ మంత్రితో 2023 ఫిబ్రవరి 07న విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా.ఎస్. జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఆర్థిక సహకారం, విద్యారంగపరమైన ఎక్స్ఛేంజీలు, రక్షణ రంగంలో సహకారం మరియు ప్రజల మధ్య సంబంధాలు సహా ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన అంశాలపై ఇరువురు మంత్రులు విస్తృతంగా చర్చించారు. పరస్పర ప్రయోజనాలు ఇమిడి ఉన్న ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై తమ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అలాగే, నిబంధనల ఆధారిత, శాంతియుతమైన, స్థిరమైన, సుసంపన్నమైన ఇండో-పసిఫిక్ సాధనకు సంబంధించి భారత్, న్యూజిలాండ్ ఉమ్మడి లక్ష్యాలపైనా చర్చించారు.

3. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ (ఐఎస్ఏ)లో న్యూజిలాండ్ సభ్యత్వానికి మార్గం సుగమం అయ్యే క్రమంలో సంతకాలు చేసిన ఐఎస్ఏ ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం కాపీలను విదేశీ వ్యవహారాల శాఖ మంత్రికి న్యూజిలాండ్ మంత్రి మహుటా అందించారు.

4. ఇటీవలే 2022 అక్టోబర్‌లో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి న్యూజిలాండ్‌లో పర్యటించిన నేపథ్యంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మహుటా భారత్‌లో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

5. ప్రజల మధ్య పటిష్టమైన సంబంధాలతో కూడుకున్న ఉమ్మడిప్రజాస్వామ్య సాంప్రదాయాలు మరియు విలువలు ప్రాతిపదికగా భారత్ మరియు న్యూజిలాండ్ మధ్య చక్కని ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయి. ఆర్థిక, రాజకీయ, రక్షణ, విద్య, మరియు సైన్స్ &టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో ఇరు దేశాలూ సహకారాన్ని పెంపొందించుకుంటున్నాయి.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 07, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.